# "సకలశాస్త్రములు చదివియు..."

చుట్టూ గోదావరి చాలా ప్రశాంతంగా వుంది. ఈ గోదావరేనా అంత భీభత్సం చేసింది. ఇప్పటి తీరు చూస్తే ఆమాట నమ్మశక్యంగా లేదు. దూరంగా కొవ్వూరు తీరం సంజె వెలుగులో ప్రకీనీడలా కనబడుతోంది. శర్మ ఆకాశం కేసి చూస్తూ, ఏదో ఆలోచిస్తూ కూర్చున్నాడు.

ఆర్ట్సు కాలేజిలో ఇంటరులోనూ, బి. యస్ సి. లోనూ కూడా నాకు సహాధ్యాయి. అతనికీ, నాకు, కొద్ది తేడాతో చాలా సామ్యం వుండేది. క్లాసులో అన్నిటిలోనూ మొదటివాడతను. అన్నిట్లోనూ వెనకనుండి మొదటివాడిని నేను. గేమ్సులో, ఎలక్యూషన్లో, అన్నిటిలోనూ బహుమతులు కొట్టేసేవాడతను. నేను కొట్టేసేవాడినేమోకాని, వొక్కదాంట్లోనూ పాల్గొనలేదు నేను. అతన్నెరగనివాడు లేడు, నన్నెరుగున్నవాడు లేడు. మరి మాయిద్దరికీ పొత్తెలా కలిసిందో చెప్పడం కష్టం. అన్నిటిలోనూ మొదటి మార్కులెలా సంపాదించగలుగుతున్నాడా అని అతనిగురించి నేననుకుంటే, అన్నిట్లోనూ అఖరిస్థానమతనెలా మేనేజ్ చేయగలుగుతున్నాడా అని నాగురించి అతననుకునేవాడుట. బహుశః వొకళ్లపై ఇంకొకళ్లకున్న ఈ క్యూరియాసిటీయే మా స్నేహానికి మూలం కావచ్చు. అతనికీ నాకు ఒక్క విషయంలో మాత్రం ఏకీభావం వుండేది. ఇద్దరమూ కూడా భవిష్యత్తునిగూర్చి కలలు కంటూండే వాళ్ళం. చివరకి అనుకున్నట్లే బి. యస్ సి. లో అతను యూనివర్సిటీ ఫస్టు, నేను థర్డుక్లాసుతో యూనివర్సిటీ లాస్టుగా కాలేజిలోంచి బయటపడ్డాం. అతను డిగ్రీ, గోల్డుమెడలే కాక, కాలేజిలో ఎన్నో బహుమతులు సంపాదించి, కట్టిన కాలేజి ఫీజు వస్తురూపంగా కూడా గిట్టించుకున్నాడు. ఇంక నేను - సరే ఆ విషయం దేనికి? - అతను ఇంజనీరింగులో చేరడమెరుగుదును. ఆ తరువాత అతని విషయాలు తెలియలేదు. నా థర్డుక్లాసు డిగ్రీ ఆంధ్రలో ఎలాగూ చెలామణి కాదని తెలుసు కాబట్టి, అది పుచ్చుకుని బొంబాయి పోయాను. అప్పటికింకా బొంబాయిలో కొద్దో గొప్పో ఉద్యోగాలున్నాయి కాబట్టి, నా డిగ్రితో అక్కడ లక్షలాది జనప్రవాహంలో కలిసిపోయాను. తరువాత, కిటకిటలాడే ఎలక్ట్రిక్ రైళ్ళు, బస్సులూ, కార్లలూ

◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆

## ప్రకాశరావు

◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆

తప్ప వేరేమీ మార్పు లేకుండా జీవితం గడిచిపోయింది. అందుచేత ఎవరి విషయాలూ నాకంత తెలియలేదు. అంతకాలానికిప్పుడు శెలవుమీద రాజమండ్రి వెళ్లాను. శర్మ తాలకం నా కాశ్చర్యం కలిగించింది. వెనకటి వుత్సాహం లేదు మనిషిలో. మాతో మామూలుగానే చమత్కారంగా మాట్లాడతాడు, నవ్వుతాడు. కాని అతని కళ్లు - ఎప్పుడూ శూన్యంలోకి చూస్తూవుంటాయి. వాటిని చూస్తే స్పష్టమవుతుంది, అతని నవ్వులాటలూ, చమత్కారాలు, కేవలం పైకి మాత్రమేనని. బహుశః మనిషిలో మనిషంటే ఇదేనేమో. శర్మ లోపలి మనిషి ఎప్పుడూ దేనినో అన్వేషిస్తూన్నట్లే కనబడతాడు. కాలేజి రోజులలో, ఇతని మనిషిలోని మనిషిని చూసిన గుర్తు లేదు నాకు.

ఇక్కడే లాంచిటాపుమీద, నే నెరుగున్న శర్మని కాదు, నే చూస్తూంట, కొత్త వ్యక్తి, అతని మనిషిలోని మనిషిని. నేను తనని పరీక్షగా చూస్తూన్నట్లు కనిపెట్టాడు కాబోలు శర్మ. నాకేసి తిరిగి చిరునవ్వు నవ్వాడు.

"ఏమోయ్, నే నింజనీరింగు మూడేళ్లు చదివి మానేశానని నీకాశ్చర్యంగావుందేం? నీ కొరకు [illegible]

గించింది. మా నాన్నగారికి కోపం కూడా వచ్చింది."

"కోపమా? దానివల్లాయనెంత బాధపడ్డారో తెలుసా? నీ కేదో మతి చలించిందని ఆయనిప్పటికీ అనుకుంటున్నారు. అసలు దానికి కారణమనేదేమైనా వుంటే ఆయనకి చెప్పరాదూ?"

"కారణం నాకే తెలియదోయ్ సరిగ్గా. ఒకవేళ నే చెప్పడానికి ప్రయత్నించినా, వాళ్లకది అర్థంకాదు. అందుకనే ఎవరికీ ఆ విషయం చెప్పలేదు. అయినా ఇంజనీరింగ్ పేసయి ఏమిటోయ్ చేయడం?"

"గాడ్! నీకున్న అవకాశాలు నాకుంటే నే నెప్పుడో ఇంజనీర్నయి వుండేవాడిని. పంచవర్ష ప్రణాళికంతా మీదే కదుటోయ్?"

"అమాటే నేనంటూంట. ఇంజనీర్నవుతానోయ్. అయింతర్వాత? నా పొట్ట పోషించుగోడానికి వందలు కావాలా, వేలు కావాలా?

"శర్మా, నువ్వేనా ఆమాటలంటూంట? నిన్నింత మార్చేయగలిగిన బలవత్తర సంఘటనేదో జరిగివుండాలి. అవునా?"

"నిజం చెప్పావ్ ప్రకాశం. నేనాసంఘటన ఎవరికీ చెప్పలేదు. చెబుతే అర్థంచేసుగోలేరుకూడాను. కాని నీకు నాసంగతి బాగా తెలుసు. పైగా కొంతదేశం చూసివచ్చినవాడివి. ఇంజనీరింగు కళాశాలలోవుండగా విమానప్రమాదంలో నేను చిక్కుకున్నానని నీకు తెలుసా?"

"అవును మీ నాన్నగారావిషయం చెప్పారు. కాని దానికీ, దీనికీ సంబంధం వుందని ఆయన అనుకోలేదు. ఆ ప్రమాదమసలెలా జరిగింది?"

అతను తనకథ ప్రారంభించాడు. గోదావరిలో చిన్నచిన్న అలలు లేవడం మొదలుపెట్టాయి. మేం కూర్చున్నలాంచి ఇటూ, అటూ వూగుతోంది.

*  *  *

ఇంజనీరింగు మూడవ సంవత్సరంలో వుండగా నేను మద్రాసునుండి ఢిల్లీ విమానంలో వెళ్లడం సంభవించినది. ఆ విమానంలోని కోపైలట్ నాకు పరిచితుడు. నేను ఇంజనీరింగు విద్యార్థిని కావడంతో, క్యూరియాసిటీవల్ల కాక్‌పిట్‌లోకి వెళ్లాను. కేప్టెన్ చాలా హుషారయిన వ్యక్తి. ఎన్నో చమ [illegible]

---

## సుగుణ

"సరేగాని, మీ చంద్రం మామయ్య పోయాడని ఎవరో అన్నారమ్మా" అని సరోజని, సుగుణ కళ్ళల్లోకి సానుభూతితో చూచింది.

సుగుణ మనసులో అదిమిపెట్టుకొన్న దుఃఖం అగ్నిపర్వతంలాగా ఒక్కసారి పొంగింది. బిడ్డను సరోజనిచేతి కిచ్చి, ముఖానికి గుడ్డ అడ్డంపెట్టుకొని సుగుణ క్రుంగిపోయింది.

సరోజని కొంతసేపు ఓదార్చి యింటికి వెళ్ళింది. (ఇంకా వుంది)

కాపతువాళ్ళే కనుక యిద్దరికీ స్నేహమవడానికి ఆట్టే కాలం పట్టలేదు. విమానం గాలిలోకి వెళ్ళాక, దానికోర్సు, సెట్ చేసేసి, ఆటో పైలట్ నివేసి ఇద్దరు పైలట్లూ తీరిగ్గానే వున్నారు.

ప్రకాశం! ఆనాటి సంఘటన ఇప్పటికీ పూర్తి వివరాలతో నాకు కళ్లకు కట్టినట్లుంది. ఆ కెప్టెన్, విమానం నడవడానికి సంబంధించిన యంత్రాలన్నీ చూపించాడు. అన్నీ అయాక బాతాఖానీ ప్రారంభించాడు. విమానంలో ప్రయాణీకులు కూడా ఆట్టేమంది లేరు.

"ఏయ్, రిపోర్టరు పైడునికూర్చున్న పిప్పళ్ళ బస్తాగాడెవడోయ్?" అన్నాడు పైలట్.

"పిప్పళ్ళ బస్తా, గిప్పళ్ళ బస్తా కట్టిపెట్టు. ఆయన బొంబాయిలో పెద్ద ఇండస్ట్రియలిస్టు. లక్షాధికారి. తెలిసిందా? అంత చులకనగా మాట్లాడుతున్నావ్?" అన్నాడు నా మిత్రుడు.

"ఎవడయితే నాకేం గాని, అలాంటి వాళ్లు విమానప్రయాణం మానేస్తే మనం బ్రతికిపోతాము. అవైపు బరువెక్కి పోయి, ఎయిలిరాన్సుతో తిప్పలు పడుతున్నా మొదటినుండీను."

"పోవోయ్ నువ్వు మరీ చెప్తావు" అని నవ్వేశాడు నా మిత్రుడు. తరువాత చాలా సేపు నవ్వుకున్నాం.

"సరే వాడి మాటకేం గాని, ఎవరో క్రొత్త హోస్టెస్ వచ్చినట్లుందే?"

"అవును. మిస్ సీమ్సు మనతో ప్రయాణం చేయడ మిదే మొదటిసారి. క్రొత్తగా ప్రవేశించింది" అంటూ ఆవిడని గూర్చి కొన్ని వివరాలిచ్చాడు నామిత్రుడు.

"ఇన్ని పర్టిక్యులర్సెప్పుడు సేకరించావోయ్? కాని, ఆమె ఆట్టేకాల మీపనిలో వుండదు."


"అంటే?" అని ప్రశ్నించాడు నా మిత్రుడు.

"నీ వేమంటావు మిష్టర్!" అని నాకేసి చూశాడు.

"మీరు మాటల్లో యింత పిసినిగొట్టుతనం చూపడ మేమీ బాగులేదు. మీ భావం కొంచం విశదీకరించండి, మీ కభ్యంతరం లేకపోతే."

"మీరు వట్టి తెలివిమాలినవాళ్లు. ఇంకో నాలుగయిదు ట్రిప్పులిలా వచ్చిందంటే ఏ రెగ్యులర్ పాసింజరో ఆమెని కట్టేసుకుంటాడు. ఆ నీలం సూటేసుకున్న పెద్దమనిషవస్థ చూడలేదూ? వుడ్ హౌస్ కారెక్టరు, బింగోలాగా, ఆవిడకేసి గుడ్లప్పగించి, ఎలా నూటతవస్థ చెప్పతరం కాకుండానే వుంది. మాకు చచ్చేలా నవ్వు వచ్చింది.

ఇంతలో విమానం పైకి, క్రిందకి, ఇటూ అటూ వూగడం మొదలుపెట్టింది. ఎదురుగుండా పెనుభూతంలా కారు మేఘాలున్నాయి. నేను కంగారుపడి చిన్న కేక వేశాను. "మిస్టర్ మరేం భయం లేదు. నీ సీటులోకిపోయి కూర్చో." అన్నాడా

అలసట మానవుని జయిస్తుంది




తేనీరు
అలసటను
జయిస్తుంది

టీ బోర్డు ప్రకటన.

## ★ "సకలశాస్త్రములు చదివియు...." ★

పైలట్. నేను ఇవతలకి వచ్చేశాను. వున్నాయి. విమానమూ మేఘంలో కి
కాని వాళ్ల వాళ్ల మాటలు వినబడుతూనే పోయింది. చుట్టూ అంధకారం. రై లు




పర్వతగుహలోకిపోతే ఎలా వుంటుందో అలావుంది. "స్థానికంగా ఇలా వుంటుందని వాళ్ల ఫోర్‌కాస్టు. వై ఫుట్. ఆ స్థానిక మేఘం అవాలి ఖర్మ." అంటూ గొణుగుతున్నాడు పైలట్. చుట్టూ మెరుపులక్కడక్కడ కన బడుతున్నాయి. అల్లంత దూరంలో పిప్పళ్ళ బస్తా 'జై సీతారామ్' అనుకుంటున్నాడు. నీలం సూటాయన బెల్టుతో అవస్థపడు తూంటే హోస్టెస్ సహాయంచేస్తోంది. నాకు వికారం పెట్టడం మొదలు పెట్టింది. దానికితోడు భయమొకటి. ఇలా వున్నా కాక్‌పిట్‌లోని ఇద్దరూ ఏమీ కానట్లే వున్నారు. పైలట్, ఎయిలిరాన్ కంట్రోలు మీద దృఢమైన చేయివుంచి, సాధ్య మైనంతవరకు కుదుపులేకుండా చేస్తు న్నారు. హఠాత్తుగా విమానం కొన్ని వందల అడుగులు క్రిందకి దిగిపోయింది.

"ఓ, హాల్! ఇదెక్కడి బంపీ వెదర్ రోయ్?" అంటూ అర్చాడు కేప్టెన్, ఎలి వేటర్ను బాగా లాగుతూ. తిరిగి విమానం మామూలు ఎత్తుకు వచ్చేసింది. కొంతసేపటికా భీభత్సంలోంచి బయటపడ్డారు. క్రింద అలలులాగ మేఘాలు, పైన నీలాకాశం. విమానం మళ్ళీ మామూలుగా వెళ్ళసం మొదలు పెట్టింది

"కమ్‌హియర్, మిస్టర్" అని నాకు కాక్‌పిట్‌లోకి పిలుపు వచ్చింది.

"మీకేం భయం వేయలేదూ?" అంటూ అమాయకంగా ప్రశ్నించాను నేను. ఇద్దరూ అతి చులకనగా నవ్వేసి వూరుకున్నారు.

"ఇది మాకు పరిపాటేనోయ్" అన్నాడు నా మిత్రుడు. తిరిగి సరదాగా కబుర్లు ప్రారంభించాము. అంత బాతాఖానీలో వున్నా, వాళ్లు అక్కడున్న మీటర్లమీద ఓ కన్నేసి వుంచుతూనే వున్నారు. ఎత్తు మామూలుగా వుందో లేదో, ఫ్యూయల్ (పెట్రోల్) సరిగ్గా రెండింజన్లకీ అందు తోందో లేదో, విమానమే వేగంతో వెడు తూందో ఇవన్నీ చూస్తూనే వున్నారు. ఇంతలో "ఫ్లోర్ట్ సార్‌బోర్డు సైడింజను పనిచేస్తున్నట్లుంద"న్నాడు. అది నిజమే. మొదట ఫ్యూయల్ ఇండికేటరు తగ్గడం ప్రారంభించింది. వరుసగా ఆ యింజనుకు సంబంధించిన మీటర్లన్నీ జీరోదగ్గరకి రాసాగాయి. నాకు కంపం పుట్టింది.


"దగ్గర్లోవున్న ఎయిరోడ్రోమ్ మేపుతో చూసి, వాళ్ళకి ఎస్. ఓ. ఎస్. పంపవోయ్. అక్కడ దిగుదామ"ని నా మిత్రుడికి చెప్పి, వణుకుతూన్న నాకేసి తిరిగి చిరునవ్వు నవ్వాడు. "ఏమిటిదారి?" అని ఖంగారుగా అతడిని ప్రశ్నించాను నేను. "ఎందుకంత భయపడతారు? ఇదో లెఖ్ఖలోనిది కాదు.

పడ్డాను. ఒకసారి, అంటే నేను *R. I. A. F.* లో వున్నప్పటిమాట, బర్మా ఫ్రంటులో ఒక సంఘటన జరిగింది. నేనో ఫైటరువిమానంలో మా యూనిట్‌కి వెడుతున్నాను. ఇంతలో వో శత్రువిమానం తరుము కొచ్చింది. అది నా విమానంకంటె వేగవంతమైనది, పెద్దది కూడాను. అది దగ్గరకొచ్చేదాకా దాన్ని గమనించలేదు. నా విమానపు సైడంతా, దానితుపాకుల కెదురుగా వుంది. సరిగ్గా సమయానికి నా విమానపువేగాన్ని, శక్తిని హెచ్చుచేసి, హఠాత్తుగా పైకి లేచ్చానుకాను. ఆ విమానంనుండివచ్చిన గుండ్లు రాసుకుని పోయాయి. నా విమానానికో పార్పు లూప్‌ఇచ్చి -"

"క్షమించండి, లూప్ అంటే?"

"అంటే విమానాన్ని నిటాగ్గా వదిలేసి వెనక్కి తిప్పేయడం. అలా చేయడం వల్ల వొక వలయం ఏర్పడుతుందన్నమాట."

"మరి అలా వెనక్కి త్రిప్పినప్పుడు విమానం తలక్రిందులవదూ?"



R.P. 123-50 TL
రెక్సోనా ప్రొప్రయిటరీ లిమిటెడ్ వారి తరఫున ఇండియాలో తయారుచేయబడినది

"...నేను కవిత్వాన్ని ద్వేషిస్తానని కొంతమంది నిందిస్తున్నారు. "లే తాం మోదర్న్" (సార్త్రే సంపాదకత్వాన వెలువడే పత్రిక) లో చాలా తక్కువగా పద్యాలు పడుతున్నాయనేది దీనికి నిదర్శనంగా వారు చూపిస్తున్నారు. నిజానికి ఆ పత్రికలో పద్యాలు తక్కువగా పడుతున్నాయనేదే నాకు కవిత్వమంటే ఇష్టమనే సంగతిని ఋజువు చేస్తుంది. ఈ మాటపై నమ్మకం లేకపోతే, సమకాలిక కవితోత్పత్తిని ఒక్కసారి పరికిస్తే తెలుస్తుంది..."


జాఁపాల్ సార్త్రే.

('వాటీజ్ లిటరేచర్' నుండి)

"అవుతేనేం? అలా చేయడంతో శత్రువిమానం మా తుపాకులకి ఎదురుగా వచ్చింది. ఇప్పుడు వాడు ప్రమాదంలో పడ్డాడు. కాని అది వేగవంతమైన విమానమవడంతో, నా కందకుండా పోయింది. అయినా దానిని వెంబడించాను. ఒకచోట వాడు తన విమానానికి లూప్‌ఇచ్చి నామీదకి రాబోయాడు. కాని వాడి ఎత్తుని సరిగ్గా ఏంటిసిపేట్ చేసి నా తుపాకులని కాల్పించాను. శత్రువిమానం గిరగిర తిరుగుతో మంటలతో క్రింద పడిపోయింది. కావయితే నాతుపాకులుపేల్చిన ఇంపాక్టుకి, నా విమానపు ముందుభాగానికి బరువెక్కిఅయి అదికూడ క్రింద పడింది. నేనుమాత్రం విచిత్రంగా చావకుండా బైటపడ్డాను. అయితేనేం, రెండునెలలు మంచంమీదుండవలసివచ్చింది. నాతలమీద వెంట్రుకలు నించున్నాయి యీ కథకి.

"నిజమే మీరు చాలా ప్రమాదకరమైన వృత్తి తీసికున్నారు."

"ఏం ప్రమాదం లెద్దురూ? నా ముందు నా తండ్రి, ఆయన తండ్రి, అలా ఎంతో మంది పుట్టారు, గిట్టారు. వాళ్ళేవిమానాలెక్కడంవల్ల పోయారు? చదువుకున్నవారు, మీరూ అలాంటే ఎలా?" యీ వాదన సమంజసంగానే వుంది. ఏమిటో



నక్షత్రం

## ★ "సకలశాస్త్రములు చదివియు...." ★

చావన్నది ప్రతివాడికీ వున్నదే. మరి యీ విమానాలంటే భయమెందుకో?

"ఇటువంటి ప్రమాదపరిస్థితిలో కూడా, ఇనుకటి విషయాలని తీరిగ్గా చెప్పగలిగిన మీ మనోనిశ్చలత, చాలా శ్లాఘనీయం." అన్నాను.

"థాంక్సు. దీంట్లో పెట్రోలు సరిపోవాలి కాని లేకపోతే మిమ్మల్ని చెక్కు చెదరకుండా క్రిందికి దింపే పూచీ మాది. మీరు వెళ్లి మీ సీట్లో కూర్చోండి." తరువాత ఫ్యూసిలేజిలోని ప్రయాణీకులకు, విమానం ఫోర్సు లాండు అవుతోంది కనుక బెల్టులు బిగించుకుని జాగ్రత్తగా కూర్చోండని కబురుచేశారు.

ఇంతలో రేడియో టెలిఫోను లో కాబోసు ఎదో విమానాశ్రయంతో మాట్లాడుతున్నారు.

"ఎయిర్‌క్రాఫ్ట విక్టర్... కాలింగ్... టవర్" అంటున్నారు వాళ్లు.

ఇంతకంటె అస్పష్ట స్వరంలో ఆ విమానాశ్రయపు ఫ్లయింగు కంట్రోలు కాబోసు, తిరిగి విమానాన్ని పిలిచారు. యీ ఉపోద్ఘాతాలయ్యాక,

"స్టార్ బోర్డు సైడింజను పాడయింది మీ విమానాశ్రయంలో దిగడాని కనుమతి కావాలి. అక్కడి లేన్డింగు కండీషన్సేమిటి?"

"లేండింగ్ కండీషన్సేమీ బాగు లేవు. విమానాశ్రయమంతా పొగమంచుతో కప్పబడివుంది. దృశ్యం (*Visibility*) అతి హీనంగా వుంది. 50 గజాలకంటె ఎక్కువ కనబడటం లేదు. ఆకాశంకూడా కనబడటం లేదు. అందుచేత ఇక్కడ దిగటానికి వీలు లేదు. పెట్రోలు ఎండ్యూరెన్సు వుంటే... విమానాశ్రయానికి తిరిగిపొండి."

"హెల్. ఎండ్యూరెన్సుంటే ఇక్కడికి రావటం దేనికి? ఇక్కడే దిగాలి."

"అలా అయితే, యీపైనే తిరుగుతూండండి. పొగమంచు విడడానికి అవకాశాలున్నాయిట."

"రోజర్" అని చెప్పి, మా ఒంటింజను విమానాన్ని, విమానాశ్రయం చుట్టూ త్రిప్పారు. నిజానికి క్రిందంతా పొగమంచు దట్టంగావుంది. ఏమీ కనబడటంలేదు. మా విమానమే వుల్లిపొరలాంటి మేఘాల్లోంచి పడుతూంది. మా అంతం సమీపించిందని మేమంతా భయపడ్డాము. ఆ కాక్‌పిట్‌లో వున్న వ్యక్తులకేసి చూస్తూ కూర్చున్నాను. వాళ్లేమిటో మాట్లాడుకుంటున్నారు. నవ్వుకుంటున్నారు. వాళ్ళని చూస్తే నాకు కోపం వచ్చింది. ఇలాంటి సమయంలో కూడా నవ్వుకుంటూ ఎలా కూర్చోగలరో? "కాని యిప్పుడాలోచిస్తే వాళ్ళు అలా వుండడమే సమంజసమనిపిస్తోంది. ప్రకాశం, పూరికే కంగారుపడిపోయి, ఆవేశం చెంది మనం చేయగలిగేదేమిటి? పరిస్థితులెంత గడ్డువైనా వాటిని శాంతంగా ఎదుర్కొంటే—"

"అదంతా ఆపవోయ్. నా విమానాన్నలా గాలిలో వదిలేసి యీ వుపన్యాసాలేమిటి? తరువాతేమయిందో చెప్పు. లేకపోతే—" అన్నాను నేను.

"అలాగే, అలాగలే. కొంచెంసేపటికి పైలట్ ముఖం చాలా సీరియస్ అయిపోయింది.

"మైగాడ్, పెట్రోలు హారతి కర్పూరంలా హరించుకుపోతోంది. ఎలాగో అలాగ దిగాలి." అంటూ భూమితో సంభాషణ ఆరంభించాడు. వాళ్లు ఆగడానికి సన్నాహాలు చేశారు. మేమంతా ఎప్పుడో బెల్టులు బిగించేసి కూర్చున్నాం.

'ఛస్, యీ భూమికి దూరంగా వున్నంతకాలం బాగానే వుంటుంది. దగ్గరపడగానే అన్నీ అవస్థలే.' అని విసుక్కుంటున్నాడా పైలట్. ఇంతలో అల్లంత దూరాన్నో తాటిచెట్టు కనబడింది. దానికెళ్ళి కొట్టేసుకోవలసిందే కాని, ఎలివేటర్సుని బలంగా లాగి, ఫుల్ హార్సుపవరు పెట్టేసరికి బ్రహ్మాండమైన శబ్దంతో విమానం తిరిగి పైకివెళ్లింది. ఎయిలిరాన్సుని దృఢంగా కంట్రోలులో వుంచి, ఆశక్తికి విమానం రెండోవైపునకు వాలిపోకుండా ఆపారు. పరిస్థితులకు వాళ్లకీ మధ్య జరుగుతున్న సంగ్రామం ఎలా అంతమవుతుందో చూడాలని కూర్చున్నాం, భగవత్సహాయానికి దరఖాస్తులు పంపుకుంటూ. విమానం తిరిగి దిగడం మొదలు పెట్టింది. అటు ఫ్యూయలిండికేటరుకూడా దిగజారి పోతోంది. అల్లంత దూరాన రన్‌వే ఓమాదిరిగా కనబడుతోంది. 'హమ్మయ్య' అనుకున్నాం. కాని ఇంతట్లో ఏమయిందో తెలియదు. విమానం నెమ్మదిగా దిగడం మానేసి, ఒక్కసారి క్రింద పడిపోయింది. తరువాత నాలుగురోజులకి ఆసుపత్రిలో నాకు మెలుకువ వచ్చింది. స్టారుబోర్డింజను రెక్క భూమిని బలంగా తాకడంవల్ల అందులోని పెట్రో లంటు

తుంది. అది విమానం నడవటానికి ఉపయోగపడకపోయినా, విమానాన్ని దగ్ధం చేయడానికి వుపయోగపడింది. విమానం పూర్తిగా దగ్ధమయ్యేలోపున ఫైరింజన్లూ, రెస్క్యూ పార్టీలు వచ్చి రక్షించాయిట. పైలట్లిద్దరూ కొందరు ప్రయాణీకు లక్కడే మరణించారుట; ఇద్దరు ఆసుపత్రిలో పోయారు. నేనూ, నీలంసూటు, పిప్పళ్ళబస్తామాత్రం బతికాం కాని పిప్పళ్ళబస్తా కాలు ఏంప్యూటు చేయవలసి వచ్చింది. అతనికున్న లక్షలేవీ కూడా, యీ అంగవైకల్యంనుండి రక్షింపలేకపోయాయతనిని. ఆతరువాత యీ ప్రమాదంగూర్చిన ఏంక్వయిరీలు, అవీ, ఇవీ అయాక ఇంటికి వచ్చాను. అదీ జరిగినది. ఆక్రితం దాకా ఎంతో ఉత్సాహంగావుండి, చమత్కారంగా మాట్లాడిన ఆవ్యక్తి ఏమయినాడు? నిజానికింతకంటె ప్రమాదపరిస్థితుల నెన్నిటినో ఎదుర్కొనగలిగా నే? ఇప్పుడేమైంది? అదే ప్రమాదంలో చెప్పుకోతగ్గ దెబ్బలైనా లేకుండా నేనెలా బైటపడ్డాను? ఏమిటి దీనికి కారణం? మన జీవితాలని త్రాళ్ళతో బంధించి తోలుబొమ్మలలాగా ఆడించే ఆవిధిముందు మనమెంతటి?" యీ చివరి ప్రశ్నలు తనకి తనే వేసుకున్నట్లున్నాడు. నిజంగా కర్మకి మతి చలించిందనుకున్నా. నాదగ్గరనుండి ఏవిధమైన సమాధానమూ ఆపేక్షించకుండా నే తిరిగి ప్రారంభించాడు.

"ఎప్పుడో అప్పుడు మన జీవితమూ, ఆ జీవితంలో మనంపడే తాపత్రయాలూ అంతమైపోతా యని తెలిసికున్నప్పుడు, ఇంక వేరే ఘనకార్యాలు చేసేయాలనే ఆసక్తి అణుగంటుతుంది."

"ఏడిసినట్లుంది. అంతా యీవిధంగా ఆలోచించి, కాళ్ళు జాపేసి కూర్చుంటే, యీ సృష్టి కర్త మేమిటి? మన ప్రోగ్రెసంతా నశించిపోతుందే?"

"ప్రోగ్రెస్? హుఁ దానికేంలే. కాని ఇలా కాళ్ళు జాపేసి కూర్చునే వాళ్ళరుదు. యీవిధంగా తీవ్రంగా ఆలోచించడంలో కన్నా, వాటిని హోమాలకి నెట్టి, బాదరబందీతో సతమతమవుతూ, జీవితంలో మన మేదో సాధించేస్తున్నా మనుకోడంలో చాలా తృప్తి వుంది."

"అయితే, యీ రాజకీయాలు, శాస్త్ర పరిశోధనలూ, ఇత్యాది ఐహిక విషయాలతో బుర్రలు పగలుకొట్టుకుంటూండే వాళ్ళంతా జీవితాలు అశాశ్వతాలని తెలుసుకోలేనంత మూర్ఖులంటావా?"

"అబ్బే, అది కాదు నే ననేది. యీ సత్యాన్ని తెలుసుకోలేనివా డెవడుంటాడు? కాని ఆ విషయం సాధ్యమైనంతవరకూ విస్మరించటానికి ప్రయత్నిస్తారు. ఇతర విషయాలతో వారి మనస్సులను లగ్నం చేస్తారు. అక్కడే వుంది మన పిరికితనం."

"పిరికితనమా?" అంటూ అతనికేసి తీవ్రంగా చూశాను.

"అవునోయ్. కాకపోతే ఏమిటి? నూరేళ్ళు బతికినా, యింకా కొంతకాలముంటే బాగుండునని దేవుళ్ళాడుతాడు మానవుడు. అయినా యీ వాదనలు మన కెందుకులే. పద యింటికి పోదాం. చీకటి పడింది."


"ఇంటికి పోవచ్చులే. ముందు నీ సంగతేదో తెలుస్తేకాని లాభంలేదు. మానవుడు చిరంజీవిగా వుండటానికి పరిశోధనలు జరుగుతున్నాయిట కొన్ని దేశాలలో తెలుసా?"

"అది మన కనవసరం. మన మతం ప్రకారం మన ఆత్మలు చిరంజీవులుట. అవి వాటి కర్మానుసారంగా వొకొక్కసారి వొకొక్కరూపంతో భూమిపై పడతాయిట. అటువంటి త్రిపాదులైన మన ఆత్మలు, ఎప్పుడూ వొకే వేషంలో వుండటాని కొంందిస్తా యంటావా? కొంతకాలమయేసరికి, విసుగెత్తిపోతుంది. కాని అప్పుడు చేయకలిగిందేమీ వుండదు. మన పరిశోధనలకి ఫలంరా బాబూ అంటూ నోరు నొక్కుకుని ఏడవటం తప్పించి."

"మన మతంగురించి, ఆత్మలగురించి నాకు తెలియదు కాని, బతికినంతకాలం, అది కొద్దికాలమైనా, బుర్రని పాడుచేసికోకుండా సంతోషంగా బతకాలంటాను. నీ పైలట్‌నైనా చూసి నేర్చుకో."

"ఇప్పుడు నే సంతోషంగా లేనని ఎవరన్నారోయ్? మీరంతా నే నేదో బాధపడిపోతున్నా ననుకుంటున్నారు. సంతోషమనేది మన మనుకోడంలో వుంది. అయినా సంతోషంగా వుండటానికి యింజనీర్నవాలిటోయ్?" తిరిగి మొదటికి వచ్చాడు. దీనికి ఘాటుగా సమాధాన మిద్దామనుకున్నా.

"ఏమయ్యోయ్, పెద్దమనుసులూ, రాత్రల్లా ఇక్కడే కూర్చునేట్టున్నారేఁ!" అంటూ క్రిందనుండి పడవవాడు కేకేశాడు. దాంతో మా చర్చ కట్టిపెట్టి ఇంటికి పోయాము. తిరిగి చర్చకి అవకాశమివ్వలేదు కర్మ. ★



దీపభారతి
—డి. రామలింగేశ్వరరావు.